వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

గురువారం 19.11.2026

డెయిలీ కాపీ

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి

తూర్పు పొడజాతికి మంచిరోజులు



మేలైన జాతి ఎడ్లు, ఆవుల సంరక్షణకు చర్యలు

అమ్రాబాద్ వద్ద వందల ఎకరాల భూసేకరణ

నాగర్‌కర్నూల్, నవంబరు 18 : తెలంగాణ, ఏపీలో మేలైన పశుజాతిగా గుర్తింపుపొందిన 'తూర్పు పొడజాతి' ఎడ్లు, ఆవుల సంతతి సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల్లో కీలక నిర్ణయం తీసుకోనుంది. ఈ పశుజాతి సంతతిని పెంపొందించి.. పరిరక్షించేందుకుగాను నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలో దాదాపు వంద ఎకరాలను సేకరించనున్నారు. అక్కడ పరిశోధనా సంస్థ, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి వచ్చే వారం నల్లమల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. ఈ జాతి ఎడ్లను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గిత్తగా ప్రకటించడంతో సంరక్షణ కోసం పశుసంవర్ధక శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.



నువ్వేం ముఖ్యమంత్రివి నీదేం భాష?

రేవంత్‌పై రాజగోపాల్ వార్

- ఉన్న సిటీకే దిక్కులేదు.. ఫ్యూచర్ సిటీ ఎందుకు?
- ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఖజానా దోచి పెడుతున్నరు
- మూడేండ్లలో చేసింది గుండుసున్నా: రాజగోపాల్
- ఏదో అదృష్టం కలిసొచ్చి నువు సీఎం అయినవ్
- నిధులిమ్మంటే పండబెట్టి తొక్కుతా అంటవా!
- నిధుల్లేనప్పుడు కొత్త టెండర్లు ఎందుకు?
- పైసలన్నీ ముఖ్యమంత్రి, డిప్యూటీ సీట్లకేనా?
- నీ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు
- ఏ నిర్ణయానికైనా నేను వెనుకాడేది లేదు
- మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలు

8 లో



'అసలు నువ్వేం సీఎంవు.. నీ భాషేంది? ఏమనుకుంటున్నవు? ఏదో అదృష్టం కలిసొచ్చి సీఎం అయినవ్ అంతే' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు కాకుంటే రూ.20 వేల కోట్లు తీసుకుపో.. కానీ కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేనైన తాను నిధులు అడుగుతుంటే.. దాన్ని పాజిటివ్‌గా ఆలోచించాల్సింది పోయి.. పండబెట్టి తొక్కుతా అంటావా? ఏం తొక్కించుకునేటందుకు రాజగోపాల్‌రెడ్డి అంత ఈజీగా కనపడుతుండా నీకు?' అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

'మూడేండ్ల పాలనలో తెలంగాణ ప్రజలెవ్వరూ సంతోషంగా లేరని, మిగిలి ఉన్న రెండేండ్లయినా మంచి పనులు చెయ్యి' అంటూ హితవు పలికారు. మునుగోడుకు అన్యాయం చేస్తే తాను చూస్తూ ఊరుకోనని, సీఎంగా తండ్రి పాత్రలో ఉన్న మీరు అందరినీ సమానంగా చూడాలని, వివక్ష, పక్షపాతం చూపొద్దని, వెనుకబడిన నియోజకవర్గాలకు అన్యాయం చేయొద్దని హెచ్చరించారు.

బర్డ్ ఫ్లూ నివారణకు స్వదేశీ టీకా

భోపాల్‌లోని ఐసీఏఆర్ శాస్త్రవేత్తల సృష్టి

20న ఆవిష్కరించనున్న కేంద్ర మంత్రి



హైదరాబాద్, నవంబర్ 18 : పౌల్ట్రీ పరిశ్రమ ఎదుర్కొంటున్న 'బర్డ్ ఫ్లూ'ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త దేశీయ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెస్తున్నది. ఈ వైరస్ బారి నుంచి పౌల్ట్రీ రంగాన్ని రక్షించడానికి ఈనెల 20న కేంద్రప్రభుత్వం దీనిని జాతికి అంకితం చేయనుంది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్టమొదటి టీకా ఇది. మధ్యప్రదేశ్ భోపాల్‌లోని ఐసీఏఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ దీన్ని అభివృద్ధి చేసింది. ఇన్ యాక్టివేటెడ్ హెచ్5ఎన్1 (క్లాడ్ 2.3.2.1ఏ) హైలీపాథజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లూయెంజా వ్యాక్సిన్‌ను ఐసీఏఆర్ అభివృద్ధి చేసింది. ఈ టీకాను కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ భోపాల్‌లో ఆవిష్కరించనున్నారు. ఇప్పటివరకు దేశంలో కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ కేసుల్లో అత్యధికం హెచ్5ఎన్1 వైరస్ లోని క్లేడ్ 2.3.2.1ఏ స్ట్రెయిన్‌కు చెందినవే. ఈ రకం వైరస్ కేసులే దేశంలో అత్యధికంగా నమోదవుతున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా కూడా ఈ స్ట్రెయిన్‌ను అడ్డుకోవడానికి ప్రత్యేకంగా ఎలాంటి వ్యాక్సిన్ కూడా అందుబాటులో లేదు. దీంతో ఐసీఏఆర్ దీనిని అభివృద్ధి చేసింది.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమంలో ముందున్నాం

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపించాం

రాజకీయంగా అత్యధిక అవకాశాలు కల్పించాం

పార్లమెంటరీ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 18:

ఎస్సీ, ఎస్టీలకు తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం (ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి) లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే, కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని సీఎం కమిటీకి వివరించారు. శాసన సభ స్పీకర్‌గా, మంత్రులుగా దళితులకు రాజకీయంగా సముచిత అవకాశం కల్పించామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్లలో అనేక అవకాశాలు కల్పించామని తెలిపారు. వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉస్మానియాయూనివర్సిటీ వీసీగా దళితుడికి అవకాశం కల్పించామన్నారు. ఉస్మానియాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీ లలో ఎస్సీ, ఎస్టీలకు వీసీలుగా అవకాశాలు ఇచ్చామని వివరించారు. అర్హత, అవకాశం ఉన్న ప్రతీచోట ఎస్సీ, ఎస్టీలకు స్థానం కల్పించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలోనూ వారినే ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి 50 శాతం పైగా ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. వర్గీకరణ అమలు చేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రిని కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీగణేశ్, కమిటీ సభ్యులు తాపీర్ గావ్, హరీశ్చంద్ర మీనా, అనిల్ ఫిరోజియా, అరుణ్ కుమార్, ప్రసాద రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





మరిన్ని వ్యాధులకు 'ఆయుష్మాన్ భారత్'!

23 నుంచి 112కు పెరగనున్న చికిత్స ప్యాకేజీలు

న్యూఢిల్లీ, నవంబరు 18:

ఆయుష్మాన్ భారత్ పథకం కింద ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స అందించే రోగాల సంఖ్య గణనీయంగా పెరగ నుంది. ప్రస్తుతం 23 రకాల వ్యాధులకు ఈ పథకం కింద ప్రభు త్వాస్పత్రుల్లో చికిత్సలు అందిస్తుండగా, వాటి సంఖ్యను 112కు పెంచనున్నట్టు జాతీయ ఆరోగ్య సంస్థ(ఎన్‌హెచ్ఏ) వర్గాలు తెలిపాయి. తీవ్ర అనీమియా, తీవ్ర రక్తపోటు, తీవ్ర బ్రాంకైటిస్, డయేరియా, గ్యాస్ట్రోఎంటెరై టిస్, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, కిడ్నీల్లో రాళ్లు, మధుమే హం సంబంధిత కొన్ని సమస్యలు, హెమరాయిడ్స్, డయాబెటిక్ రెటినోపతి, గ్లకోమా తదితర వ్యాధులను తా జాగా జాబితాలో చేర్చారు. ఆ జాబితాను పరిశీలించి ఈనెల 25వ తేదీలోగా తమ సూచనలు అందజేయాలం టూ రాష్ట్ర వైద్యఆరోగ్య సంస్థల కు ఎన్‌హెచ్ఏ సర్యులర్ జారీ చేసింది. రాష్ట్రాల నుంచి అందే సూచనలు, సలహా ల ను పరిగణనలోకి తీసుకొని సవరించిన మార్గదర్శ కా లు డిసెంబరు 1 నుంచి అమ ల్లోకి రానున్నాయని ఎన్ హెచ్ఏ వర్గాలు తెలిపాయి. తమ వద్ద అందుబాటు లో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య నిపుణులు, ఇతర సౌకర్యాల ఆధారంగా ఈ ప్యాకేజీల సంఖ్యను తగ్గిం చుకునే అవకాశం రాష్ట్రాలకు ఉంటుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

లింగాపూర్‌లో మట్టి మాఫియా

●మోడల్ స్కూల్ ఎదురుగా గుట్టలను కొల్లగొడుతున్న అక్రమార్కులు

●ఫారెస్ట్ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు.. అనుమతులు లేకుండానే మట్టి తరలింపు?

●గుట్టలు మాయం

●క్వారీలను తలపిస్తున్న తవ్వకాల ప్రాంతం

●అధికారుల పర్యవేక్షణ ఏది?

(దాసరి వెంకట్)

వాస్తవం : గోదావరిఖని

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం లింగాపూర్‌లో మట్టి తవ్వకాలు కలకలం రేపుతున్నాయి గ్రామంలోని మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న గుట్టల నుంచి పెద్ద ఎత్తున మట్టిని తవ్వుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి .ఒకప్పుడు సహజ సిద్ధంగా గుట్టలతో కనిపించిన ప్రాంతం ప్రస్తుతం భారీ తవ్వకాలతో రూపురేఖలు కోల్పోతున్నట్లు కనిపిస్తోంది .గుట్టలను యథేచ్ఛగా తవ్వి మట్టిని తరలిస్తున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా ఈ తవ్వకాలు ఫారెస్ట్ భూముల్లో జరుగుతున్నాయన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి . అటవీ ప్రాంతానికి సంబంధించిన భూముల్లో తవ్వకాలు చేపట్టేందుకు అనుమతులు ఉన్నాయా? మట్టి తవ్వకాలు, రవాణాకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందారా? లేక అధికారుల పర్యవేక్షణ లేకుండానే తవ్వకాలు కొనసాగుతున్నాయా? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

గుట్టలను తవ్వి.. మట్టిని తరలించి!

మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న గుట్టల వద్ద భారీగా మట్టిని తొలగించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. తవ్వకాల కారణంగా గుట్టల సహజ స్వరూపం మారిపోతోంది. తవ్విన మట్టిని ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా తరలిస్తున్నట్లు దృశ్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో జరుగుతున్న తవ్వకాలను పరిశీలిస్తే సాధారణ స్థాయిలో కాకుండా పెద్ద ఎత్తున మట్టి వెలికితీత జరుగుతున్నట్లు కనిపిస్తోంది. గుట్టలు క్రమంగా కనుమరుగవుతూ తవ్వకాల ప్రాంతం క్వారీని తలపించేలా మారుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తవ్వకాలా?

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మట్టిని తరలిస్తున్నట్లు కొందరు చెబుతున్నప్పటికీ ఆ పేరుతో ఎక్కడి నుంచి పడితే అక్కడి నుంచి మట్టిని తవ్వి తరలించేందుకు నిబంధనలు అనుమతిస్తాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇళ్ల నిర్మాణాలకు మట్టి అవసరమైతే నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది ప్రభుత్వ పథకం పేరు చెప్పి అటవీ లేదా ఇతర ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలకు పాల్పడితే దానిపై అధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఉంది.

అడిగే వారు లేరా?

ఒకవైపు ప్రభుత్వ శాఖలు సహజ వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మరోవైపు లింగాపూర్‌లో గుట్టలు తవ్వకాలకు గురవుతున్నాయన్న ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. ఇంత బహిరంగంగా మట్టి తవ్వకాలు రవాణా జరుగుతున్నట్లు కనిపిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెవెన్యూ, అటవీ మైనింగ్ శాఖల అధికారులు ఈ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారా? తవ్వకాలకు సంబంధించిన అనుమతులను తనిఖీ చేశారా? అన్నది స్పష్టత రావాల్సి ఉంది.

ఉన్నతాధికారులు స్పందించాలి..

లింగాపూర్‌లో జరుగుతున్న మట్టి తవ్వకాలపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. తవ్వకాలు జరుగుతున్న భూమి ఎవరి పరిధిలో ఉంది? అది అటవీ భూమేనా? మట్టి తవ్వకాలకు తరలింపునకు అనుమతులు ఉన్నాయా? ఇప్పటివరకు ఎంత మేర మట్టిని తరలించారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది.అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.గుట్టలు మాయమవుతున్నాయి.. ప్రాంతం క్వారీగా మారుతున్నట్లు దృశ్యాలు కనిపిస్తున్నాయి.. అయినా సంబంధిత శాఖల పర్యవేక్షణ ఎక్కడ? ప్రకృతి సంపదను కాపాడాల్సిన బాధ్యత ఎవరిది? లింగాపూర్ మట్టి తవ్వకాలపై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడుతుందా? లేక గుట్టలు పూర్తిగా కనుమరుగయ్యే వరకు వేచి చూస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.



గతంలో కూడా ఇదే తరహాలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఘటనలు



గ్రామ పాలనాధికారి శంకర్

ఈ వ్యవహారంపై గ్రామ పాలనాధికారి శంకర్ స్పందిస్తూ, లింగాపూర్ గ్రామ పరిధిలో గతంలో కూడా ఇదే తరహాలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అప్పట్లో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి పట్టుకున్నామని వెల్లడించారు. తహ శీల్దార్, ఎస్ఐల ఆధ్వర్యంలో సంబంధిత ట్రాక్టర్లపై చర్యలు తీసుకుని జరిమానాలు కూడా విధించినట్లు పేర్కొన్నారు. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా వల్ల ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన జరగడమే కాకుండా గుట్టల స్వరూపం దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు.గతంలో అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ, ప్రస్తు తం మళ్లీ అదే తరహాలో అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపు జరుగుతున్నాయనే ఆరోపణలు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్న వారిపై సంబంధిత శాఖల అధికారులు నిఘా పెట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

ఎమ్మెల్యే సార్ జర్ర చూడుండ్రి

●మందమర్రి 'మహిళాధనం' మాయమౌతోంది

● మందమర్రి మండలంలో ఆదరణకు నోచుకోని మహిళా భవనాలు

●కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కొలిక్కిరాని పనులు

●బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సగం నిర్మాణాలన్ని నీరుగారి పోతున్నవైనం

(మోకనపల్లి బద్రి)

వాస్తవం : మందమర్రి :

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో ..దాదాపుగా కోటి 40 లక్షల రూపాయలు ప్రజాధనం వెచ్చించి 2022 సంవత్సరంలో అప్పటి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో.. మండలంలోని శంకర్పల్లి ,అదిల్ పేట్ ,చిర్రకుంట, మామిడిగట్టు, అందుగుల పేట ,సారంగపల్లి ,పొన్నారం, వెంకటాపూర్ గ్రామాలలో మహిళలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు అదేవిధంగా వివిధ మహిళా అభివృద్ధి తీర్మానాలు చేపట్టడానికి మహిళా భవనాల నిర్మాణం చేపట్టారు. ఒక్కొక్క మహిళా భవనానికి 13 లక్షల నుండి 14 లక్షల రూపాయల వరకు నిధులు మంజూరు చేసి, మహిళలే దీనికి నిర్మాణకర్తలుగా ఉండవలసిన పనులను, మహిళలకు అప్పగించకుండా.. టెండర్ల ఆన్లైన్ ప్రక్రియ ప్రకారం మంచిర్యాల ,ఆసిఫాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్లకు నిర్మాణ పనులు అప్పగించారు. ప్రస్తుతం ఈ భవనాల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారి ,ఈ నిర్మాణ పనులు కొలిక్కి రాక, ప్రభుత్వం మారడంతో ..ఈ భవనాలలో టైల్స్ వేయకుండా (బండ పరవకుండా) భవనాలకు కలర్లు వేయకుండా సగం వరకే పనులను చేసి చేతులెత్తేశారు కాంట్రాక్టర్లు. ప్రస్తు తం ఈ భవనాలు శిథిలావస్థకు దగ్గరలో దినదినం భూమిలోకి కుంగిపోతు, పగుళ్ళమయంగా అవాంచనీయ సంఘటనలకు ఆనవాలుగా మారి ,మహిళలను, మహిళ సాధికారతను, మహిళల ఉనికిని అనుదినం వెక్కిరిస్తున్నాయి. మహిళల ఉన్నది కోసం కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన నిర్మాణాలు మహిళలకు పనికిరాకుండా వృధా అవుతున్నా, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవట్లేదని మహిళలందరూ బహిరంగంగానే గ్రామాలలో చర్చించుకుంటూ.. ఎమ్మెల్యే, ఎంపీ కూడా మహిళల బాధను పట్టించుకోవట్లేదని వీరి పాలనపై పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా. . మహిళల అభివృద్ధే ధ్యేయంగా ..మహిళల ఉన్నతి, మహిళ సాధికారత కోరుకుంటున్నా ..ప్రజా శ్రేయస్సు కోరే మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామి, ఈ భవనాల విషయంలో శ్రద్ధ చూపి, ఈ భవనాల ప్రారంభానికి అడుగులు వేయాలని మం దమర్రి మండలంలోని వేలాది మహిళా మనులు కోరుతున్నారు.







ఆసుపత్రి.. పాఠశాల మధ్య

అపరిశుభ్రత రాజ్యం

- చెత్తాచెదారం మధ్య పందుల స్వైర విహారం
- దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు
- రామగుండం మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం ఏం చేస్తున్నట్లు..?

వాస్తవం : గోదావరిఖని

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన డిస్పెన్సరీ ఒకవైపు.. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే సింగరేణి సెక్టార్-2 పాఠశాల మరోవైపు.. ఈ రెండింటి మధ్య మాత్రం అపరిశుభ్రత రాజ్యమేలుతోంది చెత్తాచెదారం దుర్వాసన వెదజల్లే వ్యర్థ పదార్థాలు వాటి మధ్య స్వైర విహారం చేస్తున్న పందులతో ఆ ప్రాంతం అధ్వానంగా మారింది. సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధిలోని సెక్టార్-1 డిస్పెన్సరీ సమీపంలో కనిపిస్తున్న ఈ దృశ్యాలు పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.ఒకవైపు వైద్య సేవల కోసం రోగులు వారి కుటుంబ సభ్యులు డిస్పెన్సరీకి వస్తుంటే మరోవైపు సింగరేణి సెక్టార్-2 పాఠశాలకు విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు ఇలాంటి రద్దీ ప్రాంతంలో చెత్తను తొలగించకపోవడంతో వ్యర్థ పదార్థాలు పేరుకుపోతున్నాయి వాటి నుంచి వెలువడుతున్న దుర్వాసనతో అటుగా వెళ్లే ప్రజలు





ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చెత్త కుప్పల వద్ద పందులు గుంపులుగా తిరుగుతూ పరిసరాలను మరింత అపరిశుభ్రంగా మారుస్తున్నాయి.ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా డిస్పెన్సరీకి సమీపంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలకు వెళ్లే చిన్నారులు సైతం ఈ చెత్త కుప్పలు పందుల మధ్య నుంచే వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తోంది దుర్వాసనతో పాటు ఈగలు దోమలు పెరిగే అవకాశం ఉండటంతో ప్రజారోగ్యంపై ప్రభావం పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక విభాగాలు సిబ్బంది ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో చెత్త తొలగింపు ఎందుకు జరగడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి .పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన అధికారులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదా? చెత్త పేరుకుపోతున్నా సంబంధిత సిబ్బంది దృష్టికి రావడం లేదా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా రామగుండం మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం అధికారులు స్పందించాలి పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పందుల సంచారాన్ని నియంత్రించడంతో పాటు ఈ ప్రాంతంలో నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు ఆసుపత్రి, పాఠశాల మధ్యే ఇలాంటి అపరిశుభ్రత నెలకొంటే ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఎక్కడ ఇస్తున్నారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.రోగులు విద్యార్థులు ప్రజలు నిత్యం తిరిగే ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ఎవరిది? రామగుండం మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం ఇప్పటికైనా మేల్కొంటుందా? వేచి చూడాలి.


ఇర్విన్ ప్రభుత్వ ఆసుపత్రిలో

మారని డాక్టర్ తీరు ?

- డ్యూటీలో డాక్టర్ లేకుండానే రోగులకు వైద్యం చేస్తున్న నర్సులు?
- అటెండెన్స్ రికార్డులు అడిగితే రూల్స్ పేరుతో సమాధానం
- ప్రభుత్వ విధులకు గైర్హాజరు ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలా?

వాస్తవం : మాడుగుల

ఇర్విన్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నిర్వహణపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో రోగులకు నర్సులే వైద్యం అందిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యుడు అందుబాటులో లేకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, డాక్టర్ విధులకు హాజరవుతున్న తీరుపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నెలలో రెండు మూడు రోజులు మాత్రమే విధులకు హాజరై, నెల మొత్తం హాజరు నమోదు చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలు అందిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.ఇదే విషయమై ఆసుపత్రి అటెండెన్స్ రికార్డులు అడిగితే నిబంధనలు అనుమతించవంటూ బాధ్యతారహితంగా సమాధానం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.ప్రజలకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యుడు అందుబాటులో లేకపోతే పేద రోగుల పరిస్థితి ఏమిటి? ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ విధులకు సక్రమంగా హాజరుకాకపోతే బాధ్యత



ఎవరిది? కాబట్టి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఇర్విన్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేయాలి. డాక్టర్ హాజరు రికార్డులు, బయోమెట్రిక్ వివరాలు, విధుల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలి. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెన్షన్‌కు సిఫార్సు చేయాలి.

కాంగ్రెస్ పార్టీ చెన్నూరు పట్టణ అధ్యక్షుడిగా

లింగంపల్లి మహేష్



వాస్తవం : చెన్నూర్ ఆర్సీ

మంచిర్యాల జిల్లా చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా చెన్నూరుకు చెందిన లింగంపల్లి మహేష్ నియమితులయ్యారు.బుధవారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి సహకారంతో చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని లింగంపల్లి మహేష్ అన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

గుడిసెలు లేని తెలంగాణనే ప్రభుత్వం లక్ష్యం

ఎమ్మెల్యే కవ్వంపల్లి

వాస్తవం : శంకరపట్నం, నవంబర్ 18 :

గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ. రేవం త్ రెడ్డి ప్రకటించారని, అర్హులైన ప్రతి పేద కుటుం బానికి సొంతిల్లు కల్పించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్ర భుత్వం పనిచేస్తున్నదని మానకొండూర్ ఎమ్మె ల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకర పట్నం మండలంలోని మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం 600 చేయూత పెన్షన్లు , 200 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంటరి మహి ళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులకు ఈ పెన్షన్లు ఆర్థికంగా అండగా నిల్వనున్నాయని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథ కాలు అందేలా కృషి చేస్తా మని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో





మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, డి ఆర్ డి ఏ ప్రా జెక్టు డైరెక్టర్ గీత, ఎం పీడీవో అనిత, తహసిల్దార్ సురేఖ, ఎంపీ ఓ ప్రభాకర్, సొసైటీ చైర్మన్ లు గోపగోని బసవయ్య, గాజుల మహేష్, కీసర సంపత్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరు పతి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు గోదారి రాజేం ద్రప్రసాద్, ఊ కంటి మాధవి మధుకర్, చింతి రెడ్డి పద్మ, చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీలత రమేష్, చింతల లావణ్య శ్రీని వాస్, వివిధ గ్రామాల సర్పంచులు, కవ్వ పద్మ, ఉప్పుగల్ల మల్లారెడ్డి , బం డారి తిరుపతి , గట్టు తిరుపతి గౌడ్ , తాటి కొండ సదానంద చారి, రామ్మోహన్ రెడ్డి, రెడ్డి పవన్ కుమార్, గొట్టే మధు,షారుఖ్ ,అజయ్, ఆడితం కుమార్, నూనె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ శ్రేణులు వినతి

వాస్తవం : శంకరపట్నం, నవంబర్ 18 :

శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పం డించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాం డ్ చేస్తూ బుధవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడు తూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. రైతులు పండించిన ధా న్యాన్ని కొనుగోలు చేయడంలో జాప్యం జరగకుండా సం బంధిత అధికారులు తక్షణమే స్పందించాలని సూచిం చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టి, ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదు కోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగ జైపా ల్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు దాసరపు నరేందర్, బీజేపీ



సీనియర్ నాయకులు కొయ్యడ అశోక్, కాంతాల రాజిరె డ్డి, జానపట్ల రాజిరెడ్డి, చెర్ల శ్రీనివాస్, దాసరి సంపత్, మండల ఉపాధ్యక్షులు కనకం సాగర్, రాసమల్ల శ్రీని వాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కనకం కుమార్, మండల కోశాధికారి బోడ తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు బొజ్జ సాయిప్రకాష్, బీజేపీ మండల సోషల్ మీడియా కన్వీనర్ కునారపు శ్రీనాథ్ యాదవ్, బొంతల రవి తది తర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

కన్నాపూర్‌లో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



వాస్తవం : శంకరపట్నం, నవంబర్ 18 :

శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో బుధవారం ఘనంగా బొడ్రాయి ప్రతి ష్ఠాపన ఐదో వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకు లు మురళీకృష్ణమాచార్యులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు జరిపారు. బొడ్రా యికి జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో సర్పం చ్ నూనె రమ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అశోక్, మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, వా ర్డు సభ్యులు దేవు నూరి వెంకటేష్, నూనె రాజయ్య,మౌనిక మహేష్ , ఆడితం కొ ము రయ్య ,నూనె రవీందర్ , మేడుదుల రాజు, కాటం బుచ్చిరెడ్డి, జాలి రమణారెడ్డి , జయపాల్ రెడ్డి, కొండాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్వర్ణోత్సవ వేడుకలకు తరలిరండి



వాస్తవం : ధర్మారం

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సం"లు పూర్తి చేసుకున్న సందర్భం గా ఈనెల 22న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో జరిగే స్వర్ణోత్సవ మ హాసభలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మం డల శాఖ అధ్యక్షుడు బొల్లి నందయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద స్వర్ణోత్సవ వేడుకల కరపత్రాలు, వాల్ పోస్టర్లను సంఘం నా యకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ.. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్థాపించబడి 50 సం"లు పూర్తయిన సంద ర్భంగా జరిగే స్వర్ణోత్సవ వేడుకలకు మండలంలోని ప్రతి గ్రామం నుండి దళిత బహు జనులు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ దళిత నాయకులు కాంపెల్లి చంద్రశేఖర్, బొల్లి స్వామి, కాడే సూర్య నారాయణ, చొప్పదండి మల్లేశం, కాంపెల్లి రాజేశం, సుంచు మల్లేశం, తుమ్మల రాం బాబు, బొమ్మగాని సతీష్, దేవి రాజలింగు, పెరుక బానేష్, దూడ తిరుపతి, మద్దునాల రాజమల్లు, దూడ సురేష్, శాతరాజుల సుమన్, మద్దునాల మల్లేశం, కొత్తూరి సతీష్, కాశి పాక శ్రీనివాస్, బొల్లి రాజేశం, బచ్చలి నర్సింగం, దీకొండ రాజు, బొల్లి రాజం, ఖాన్ పెల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అందజేత

76 మందికి ఆసరా పింఛన్ ప్రొసీడింగ్స్
ముగ్గురికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వాస్తవం : మనోహరాబాద్:

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపం చాయతీ కాళ్లకల్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందజే శారు.సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పం చ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు పలకవర్గ సభ్యులతో కలిసి బుధవారం గ్రామానికి చెందిన 76 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్ ప్రొసీడింగ్స్‌తో పా టు మరో ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అం దేలా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ముఖ్యంగా పేద కుటుంబాలకు ఆసరా పింఛన్లు ఎంతో ఉపయోగక రంగా ఉంటాయని,అదేవిధంగా ఆడపిల్లల వివాహాలకు



ఆర్థిక భరోసా కల్పించేందుకు కల్యాణలక్ష్మి పథకం ఎంత గానో దోహదపడుతుందని అన్నారు.ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.గ్రామంలో అర్హు లైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు జూపల్లి మల్లారెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎరుకల నరసింహ,పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,ఇర్ఫాన్, సాయం బాబు,రాజశేఖర్ రెడ్డి,గుజ్జుల స్వామి,నేతికుంట సత్యనారాయణ,కనిగిరి కృష్ణ,ఎస్సీ కాళిదాస్,బంటు శ్రీశైలం,మల్లేష్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి నర్సింలు, గ్రామ అధ్యక్షులు జొన్నోజి రంగాచారి,నాయకులు, గ్రామస్తులు,యువకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



చర్చిగాగిలాపూర్‌లో
జీఓ 58 దుర్వినియోగం?

●పట్టా ఒకచోట.. నిర్మాణాలు మరోచోట!

● ఖాళీ స్థలాలకు జీఓ 58 కింద పట్టాలు ఎలా జారీ చేశారు?

● ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు రెవెన్యూ సిబ్బంది అండ?

● అధికారుల సమాధానాలపై స్థానికుల్లో అనుమానాలు..

●సమగ్ర విచారణకు డిమాండ్

వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్, నవంబర్ 18 :

ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 58 చర్చిగాగిలాపూర్‌లో పక్కదారి పడుతోందా? దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని చర్చిగాగిలాపూర్ సర్వే నంబర్ 214లో చోటుచేసుకుంటున్న నిర్మాణాలు, వాటికి సంబంధించి రెవెన్యూ అధికారులు ఇస్తున్న సమాధానాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. పట్టాలు ఒకచోట ఉండగా, నిర్మాణాలు మరోచోట చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ సర్వే నంబర్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానిక జర్నలిస్టులు సంబంధిత రెవెన్యూ అధికారులను వివరణ కోరగా, సదరు నిర్మాణాలు జీఓ నంబర్ 58 కింద క్రమబద్ధీకరించిన స్థలాల్లోనే జరుగుతున్నాయని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే అధికారుల వివరణకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీఓ నంబర్ 58 కింద 2014 జూన్ 2 నాటికి ప్రభుత్వ భూముల్లో నివాస నిర్మాణాలు చేపట్టి ఆక్రమణలో ఉన్న అర్హులైన వారికి మాత్రమే నిర్దేశిత నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ వర్తిస్తుందని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అలాంటప్పుడు అప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు లేని ఖాళీ స్థలాలకు జీఓ 58 కింద పట్టాలు ఎలా జారీ అయ్యాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.అసలు ఖాళీ స్థలాలకు క్రమబద్ధీకరణ పట్టాలు ఎవరు జారీ చేశారు? క్షేత్రస్థాయి పరిశీలన చేశారా? పట్టాలో పేర్కొన్న స్థలం, ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్న స్థలం ఒక్కటేనా? ఈ వ్యవహారంలో రెవెన్యూ సిబ్బంది పాత్ర ఏమైనా ఉందా? అనే సందేహాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

- ఉన్నతాధికారులు స్పందించాలి!

సర్వే నంబర్ 214లో జారీ చేసిన జీఓ 58 పట్టాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, పట్టాల రికార్డులు, క్షేత్రస్థాయి భూముల వివరాలను సరిపోల్చాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు జారీ చేసినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



నాణ్యమైన బొగ్గు సరఫరాతోనే సంస్థ మనుగడ

●వినియోగదారుల సంతృప్తికి నాణ్యతే కీలకం

●డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు

వాస్తవం : గోదావరిఖని

సింగరేణి సంస్థ మనుగడ భవిష్యత్తు అభివృద్ధి నాణ్యమైన బొగ్గు సరఫరాపైనే ఆధారపడి ఉంటుందని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. వినియోగదారులకు ఒప్పందాల ప్రకారం నిర్దేశిత గ్రేడ్‌తో కూడిన నాణ్యమైన బొగ్గును సరఫరా చేసినప్పుడే సంస్థపై విశ్వాసం పెరుగుతుందని తద్వారా సంస్థకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నవంబర్ 12 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన కోల్ క్వాలిటీ అస్యూరెన్స్ వీక్-2026 ముగింపు వేడుకలు బుధవారం రామగుండం ఏరియా-1 పరిధిలోని గోదావరిఖని ఇల్లందు క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథిగా ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ హాజరయ్యారు. క్వాలిటీ మేనేజ్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎ రవికుమార్ అధ్యక్షత వహించారు. తొలుత అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తితో పాటు నాణ్యతకు కూడా యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయిలో ప్రతిరోజూ బొగ్గు నాణ్యతపై సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో జెన్‌కో ట్రాన్స్‌కో సింగరేణి సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.2026-27 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిని 70 మిలియన్ టన్నులకు పైగా తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రామగుండం రీజియన్‌లో మరిన్ని నాణ్యమైన బొగ్గు గనులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సర్ఫేస్ మైనర్లు బ్లెండింగ్ విధానాలను సమర్థవంతంగా వినియోగించి వినియోగదారులకు మెరుగైన గ్రేడ్ బొగ్గును సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

జనరల్ మేనేజర్ (క్వాలిటీ మేనేజ్‌మెంట్ కార్పొరేట్) ఎ రవికుమార్ సంస్థ తరపున నాణ్యతా నివేదికను సమర్పించారు సింగరేణి చేపడుతున్న నాణ్యతా నియంత్రణ చర్యలు సర్ఫేస్ మైనర్ల వినియోగం కొత్త కోల్ వాషరీల ఏర్పాటు ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ప్రయోగశాలల పనితీరును వివరించారు బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారులకు చేరే వరకు ప్రతి దశలో నాణ్యతను పర్యవేక్షించాల్సిన అవసరాన్ని వివరించారు.

బొగ్గు నాణ్యత మెరుగుదలపై వినియోగదారుల ప్రశంసలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌టీపీసీ తెలంగాణ జెన్‌కో కేటీపీపీ యాదాద్రి కేటీపీఎస్ బీటీపీఎస్ మహా జెన్‌కో నవభారత్ తదితర విద్యుత్ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గతంతో పోలిస్తే సింగరేణి సరఫరా చేస్తున్న బొగ్గు నాణ్యతలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని ప్రశంసించారు అదే సమయంలో బొగ్గు రవాణా శాంప్లింగ్ విధానాలకు సంబంధించి పలు సూచనలు చేశారు వినియోగదారుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగు పరచాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు.

పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

కోల్ క్వాలిటీ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఏరియాలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని ఆర్జీ-3 ఏరియా ద్వితీయ బహుమతిని శ్రీరాంపూర్ ఏరియా తృతీయ బహుమతిని బెల్లంపల్లి ఏరియా సాధించాయి. ఆయా ఏరియాల జనరల్ మేనేజర్లు, సంబంధిత శాఖల అధికారులకు ముఖ్య అతిథి డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ కొత్తగూడెం జీఎం (క్వాలిటీ) డాక్టర్ సుజయ్ మజుందార్ ఆర్జీ రీజియన్ జీఎం (క్వాలిటీ) జె వెంకటరమణ ఆర్జీ-3 జీఎం ఎస్ మధుసూదన్ ఏఎల్‌పీ జీఎం కె నాగేశ్వరరావు ఎస్ఆర్‌పీ జీఎం ఎం శ్రీనివాస్ బీపీఏ జీఎం ఎం శ్రీరమేష్, ఎస్టీపీపీ జీఎం కె ఎస్ ఎన్ రాజు మందమర్రి జీఎం ఎన్ రాధాకృష్ణ, భూపాలపల్లి జీఎం ఎ రాజేశ్వరరెడ్డి అధికారులు గనుల మేనేజర్లు పాల్గొన్నారు.





సంక్షేమ పథకాలపై హర్షం

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మహిళల పాలాభిషేకం

వాస్తవం : మనోహరాబాద్:

మండల పరిధిలోని కాళ్లకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలో 76 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలు,ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేయడంతో ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ మహిళలంతా కలిసి బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్,ఉపసర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రభుత్వం పేద,మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ పథకాలను అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలు అందించడం ద్వారా వృద్ధులు, పింఛన్ లబ్ధిదారులకు భరోసా కల్పించినట్లయిందని తెలిపారు.అదేవిధంగా కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని మహిళలు అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలని,గ్రామంలోని పేద ప్రజలకు మరింత మేలు జరగాలని ఆకాంక్షిస్తూ మహిళలంతా కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,ఏసిఎస్ వైస్ చైర్మన్ ఎరుకల నరసింహ,పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ నర్సింలు,గ్రామ గ్రామ అధ్యక్షులు జొన్నోజీ రంగాచారి,మహిళలు,లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..




రత్నాపూర్ సహకార సంఘం ఏర్పాటు చేస్తూ

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు అభ్యంతరంతో పేరు మార్పు

వాస్తవం : రామగిరి:



రామగిరి మండలం కు నూతనంగా రత్నాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం (పాక్స్)ను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ సం ఘంను తొలగించి కమాన్ పూర్ ప్యాక్స్ లో కలిపారు.కాగా 20.11.2020 న పన్నూరు పేరుతో ఈ సంఘం ను ఏర్పాటు చేస్తూ ఆర్.సి.నం: 50/2020 సి గెజిట్ రావడం జరిగింది. దీనిని వ్యతిరేకిస్తూ అప్పటి సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, గ్రామస్తులు రత్నాపూర్ సంఘంకు సంబంధించి ఆధారాలతో జనవరి 2020లో కలెక్టర్ కు, జిల్లా సహకార సంఘం అధికారికి ఫిర్యాదు చేశారు.తిరిగి మరో మారు తేదీ 03.01.2025 న మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు తిరిగి అభ్యంతరాలు తెలుపుతూ, ఆధారాలు చూపుతూ రత్నాపూర్ ప్యాక్స్ పేరు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సహకార అధికారికి లేఖ ఇవ్వడం జరిగింది. అప్పటి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అధికారులు గతంలో ఉన్న పాత సంఘం పేరు రత్నాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పేరును యధావిధిగా పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 240 పాక్స్‌లను ఏర్పాటు చేసింది.ప్రభుత్వ గేజిట్ నెంబర్ 8983/సి ఓ ఓ పి / తేదీ: 11/11/2026లో సీరియల్ నెంబర్ 153లో రత్నాపూర్ పేరును యధావిధిగా ప్రక టించడం జరిగింది.రత్నాపూర్‌కి పాత సంఘంగా యధావిధిగా కొనసాగించడానికి జీ.వో జారీ చేయించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు కృతజ్ఞతలు తెలిపారు.

భూదాన్ భూమిలో ఆక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- రాజకీయ అండతో భూదాన్ భూములకు ఎసరు
- ప్రశ్నిస్తే బెదిరింపులు?
- భూదాన్ భూమిని గ్రామ కంఠ భూమిగా మార్చిన గత పంచాయతీ కార్యదర్శులు
- ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు
- రెవెన్యూ శాఖ మౌనం వెనుక మర్మమేమిటి ?

వాస్తవం : మాడుగుల



మండల పరిధిలోని ఇర్విన్ రెవెన్యూ శివారు రెడ్డిపురం గ్రామంలో భూదాన్ భూములు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతున్నాయనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 339లో ఉన్న 3 ఎకరాల 36 గుంటల భూదాన్ భూమిలో అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం వెనుక పలువురు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తుండటంతో భూదాన్ భూముల పరిరక్షణపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అడ్డొస్తే అంతు చూస్తామంటూ బెదిరింపులా?

భూదాన్ భూమిలో జరుగుతున్న నిర్మాణాలను ప్రశ్నించిన వారిని అంతు చూస్తామంటూ బెదిరిస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన అధికారులు ఒకవైపు ఉండగా, మరోవైపు అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రశ్నించిన వారిపైనే బెదిరింపులకు దిగుతున్నారనే ఆరోపణలు నిజమైతే ఇది ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

రెవెన్యూ అధికారుల కళ్లకు కనిపించడం లేదా?

సర్వే నంబర్ 339లో భూదాన్ భూములపై నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. భూముల హద్దులు నిర్ధారించారా? నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? భూదాన్ భూముల రికార్డుల్లో ప్రస్తుతం ఎవరి పేర్లు ఉన్నాయి? గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు పై అధికారులు కుమ్మక్కై భూదాన్ భూమికి ఇండ్ల పట్టాలుగా ఇంటి నెంబర్లు అలాట్ చేసి గ్రామ కంట భూమిగా మార్చారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ సమస్యపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్షేత్ర స్థాయిలో విచారణ చేయకుండా అధికారులు మౌనం వహించడం వెనుక కారణాలేమిటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాజకీయ అండ ఉంటే చట్టాలు పనిచేయవా?

భూదాన్ భూముల పరిరక్షణ విషయంలో చట్టాలు అందరికీ సమానంగా వర్తించాల్సి ఉండగా, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి ప్రత్యేక మినహాయింపులు ఉంటాయా? అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అసలు వ్యక్తులు ఎవరు? వారికి అండగా నిలుస్తున్న నాయకులు ఎవరు? నిర్మాణాలు కొనసాగుతున్నా అడ్డుకునే అధికార యంత్రాంగం ఎక్కడుంది? అన్న ప్రశ్నలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి!

జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సర్వే నంబర్ 339లోని భూదాన్ భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. భూముల అసలు విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య రికార్డులను పరిశీలించి, అక్రమ నిర్మాణాలు జరిగినట్లు నిర్ధారణ అయితే వాటిని తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భూదాన్ భూములను కాపాడాల్సిన అధికారులే ప్రే క్షకపాత్ర వహిస్తే ఇక ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ ఉంటుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణ



వాస్తవం : శంకరపట్నం, నవంబర్ 18:

శంకరపట్నం మండలం కేశవపట్నం లోని మోడల్ స్కూల్లో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళ రుచికరమైన, నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. దీనివల్ల విద్యార్థులకు పోషకాహారం అందడంతో పాటు వారి ఆరోగ్యం మెరు గుపడుతుందని, పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. మిల్లెట్, రాగిజావ, పాలు వల్ల రక్తహీనత, బలహీనత తగ్గుతుందన్నారు. పాఠశాల పనిదినాల్లో ప్రతిరోజూ ఉదయం ఎనిమిదిన్నర గంటలకే విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఖాళీ కడుపుతో పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఎంతో మంది ఉంటారని, అలాంటి పేద పిల్లలకు అల్పాహార పథకం వరంలాంటిదన్నారు. అంతేకాకుండా పిల్లల కోసం ఇళ్లల్లో టిఫిన్ చేసే శ్రమ తగ్గడమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అలాగే విద్యార్థులు కూడా చదవులపై దృష్టి పెట్టి ఉన్నతులుగా ఎదగాలన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ వారికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్, ఎంపిడీవో అనిత, తహసీల్దార్ సురేఖ, పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, తాడికల్, గద్దపాక, మెట్‌పల్లి సొసైటీ చైర్మన్లు గోపగోని బస్వయ్య గౌడ్, గాజుల మహేష్, కీసర సంపత్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, చింతి రెడ్డి పద్మ, బండారి తిరుపతి, గట్టు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, ఊకంటి మధుకర్ , కవ్వ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఏఐటీయూసీ

రెండు రోజుల నిరాహార దీక్షలు

రూ.60 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



వాస్తవం : రామగిరి:

సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట రెండు రోజుల నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ,ఒకే శాఖ పరిధిలో సింగరేణి,జెన్కో,ట్రాన్స్కో ఉండటం వల్ల రాజకీయ జోక్యం పెరిగి సింగరేణికి రావాల్సిన నిధులు ఆగిపోయాయని విమర్శించారు. డీఎంఎఫ్,షేప్ నిధుల పేరిట సంస్థ సొమ్మును ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, బకాయిలు రాకపోవడంతో కార్మికులకు సేఫ్టీ పరికరాలు,బూట్లు, దుస్తులు,కొత్త మిషనరీ కొనుగోలు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణికి రావాల్సిన రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెలా మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి 100% ఇన్వాలిడేషన్ చేయాలని, డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వాలని, ఆర్ఎల్సీ ఒప్పందాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ దీక్షలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, బ్రాంచ్ సెక్రెటరీ ఎం.ఆర్.సి.రెడ్డి,బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి.క్రాంతి,బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ డిటి రావు,బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంజిత్,పిట్ సెక్రెటరీలు ఇ. గంగాధర్,ఎం.సురేష్,సంపత్,రానా,రవిలతో పాటు 60 మంది అతిథి,ఏపీ డెలిగేట్స్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి

వాస్తవం : రామగిరి:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా భూగర్భ జలాలు తగ్గి భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ముందస్తు చర్యలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ మధుతో కలిసి గ్రామంలో పర్యటించి మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలోని నీటి ట్యాంకులు, పైపులైన్లు,నీటి సరఫరా పరిస్థితులను సమీక్షించి,ఎక్కడైనా లీకేజీలు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని,ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పులేటి ప్రదీప్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అమలుకు ఏర్పాట్లు

జలసిరి పనుల పురోగతిపై

సమీక్షించిన ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్

వాస్తవం : మద్దూరు



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు అవసరమైన ఏర్పాట్లు, జలసిరి పనుల పురోగతిపై ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, వీబీజీ రామ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కోసం ప్రతి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలకు పంచాయతీ కార్యదర్శులు లేదా జీపీఓలు ఇన్‌చార్జి అధికారులుగా వ్యవహరిస్తారని, ప్రతి రెండు గ్రామాలకు ఒక సూపర్‌వైజర్‌ను కేటాయించినట్లు పేర్కొన్నారు. పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం జలసిరి పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ మం జుల, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

కీచక వంట మాస్టర్ అరెస్ట్

వాస్తవం : అడ్డగూడూరు :



అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రముఖ విద్యా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ వంట మనిషి శ్రీరాముల వెంకన్న (55) తూర్పుగూడెం గ్రామం, తుంగతుర్తి మండలం, జిల్లా సూర్యాపేట అతను విద్యార్థినిలతో అసభ్యంగా, అనుచితంగా ప్రవర్తించినాడని విద్యార్థిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అడ్డగూడూరు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన కేసులో ప్రధాన నిందితున్ని బుధవారం అడ్డగూడూరు పోలీసులు హైదరాబాద్ లోని మునగనూరులో నిందితుని అక్క ఇంట్లో ఉండగా అదుపులోకి తీసుకొని, అరెస్ట్ చేశామని ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ ప్రిన్సిపల్ ఝాన్సీ, మెస్ అటెండర్ పూలమ్మ, మెస్ కాంట్రాక్టర్ మధు, సోమన్నను అరెస్ట్ చేసి రామన్నపేట కోర్టులో హాజరుపరిచామని, ఈ కేసు దర్యాప్తు విషయంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణ, డీఎస్పీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ రవి, వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సహాయంతో అడ్డగూడూరు పోలీస్ లు కేసులో ప్రధాన నిందితున్ని అరెస్ట్ చేయడమే కాకుండా కేసు దర్యాప్తును అతివేగంగా చేసినందుకు అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ అడ్డగూడూర్ పోలీసులకు క్యాష్ రివార్డు లను ప్రదానం చేశారు. ఈ కేసులో మొత్తం ఐదుగురు విద్యార్థినిలు బాధితులుగా ఉన్నారని ఇప్పటి వరకు గుర్తించడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా గంట్ల రాజిరెడ్డి

శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

వాస్తవం : శేర్లింగంపల్లి



వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా శేరిలింగంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు గంట్ల రాజిరెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన గంట్ల రాజిరెడ్డిని బుధవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చందనగర్‌లోని పి జె ఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యాక్రమానికి రాష్ట్ర నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డిలతో పాటు జర్నలిస్టులు హాజరై గంట్ల రాజిరెడ్డికి శుభాకాంక్షలు సందర్భంగా గంట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు తదితర సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచే స్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులతో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మున్సిపాలిటీలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు అందజేత

మంత్రి పొన్నం ప్రభాకర్

వాస్తవం : హుస్నాబాద్ :



గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మున్సిపాలిటీ, మండల పరిధిలో ఉన్న అర్హులైన 612 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఒంటరి మహిళలు వితంతువులు తలసేమియా బాధితులతో పాటు ఏడు రకాల కేటగిరీలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వృద్ధాప్య పింఛన్ల పై కూడా ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నో ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల కు చేరువైందన్నారు. రైతులకు మాత్రమే పరిమితమైన బీమా సౌకర్యాన్ని రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు వర్తింప చేస్తూ దేశంలోనే తొలిసారిగా ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం సంసి ద్ధంగా ఉందని, పూర్తిచేసే బాధ్యత నాదే అని మంత్రి స్పష్టం చేశారు. భూసేకరణ కాలువల నిర్మాణం కోసం రూ. 250 కోట్లు మంజూరు చేశామని, అవసరమైన పనులు వేగవంతం చేసి 2027 నాటికి రైతులకు సాగునీరు అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా కళాచందర్

వాస్తవం : హుస్నాబాద్ :



వర్కింగ్ జర్నలిస్టుల సంఘమైన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజె) (హెచ్-143) యొక్క రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వరుకోలు కళాచందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికను వెల్లడిస్తూ ఎన్నికైన సభ్యులకు సదరు వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అభినందనలు తెలియజేసింది. 33ఏళ్ల జర్నలిజ అనుభవం కలిగి ఉన్న కళాచందర్ జర్నలిజంతో పాటు పలురంగాల్లో రాణింపును కలిగి ఉన్నారు. కాగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘానికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా సదరు వరుకోలు కళాచందర్ ఎన్నికగావడం పట్ల సదరు సంఘ సభ్యులు, నాయకులు, ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా బుధవారం వెలువరించిన ఒక పత్రికా ప్రకటనలో కళాచందర్ యూనియన్ యొక్క వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ తాజా మాజీ చైర్మన్ అల్లం నారాయణకి, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్‌కి, టెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డికి, రాష్ట్ర ఎన్నికల అధికారి గొర్ల బుచ్చన్నకి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహచర సభ్యులకు సంఘ నాయకులకు, సిద్దిపేట యూనిట్ తో పాటు అన్ని జిల్లాల యూనిట్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు

వాస్తవం : మాడుగులపల్లి :

మండలంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 19వ తేదీ వరకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీవో వంశీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక నమోదు కేంద్రాలు, హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులైన కుటుంబ సభ్యులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు నామినీ ఆధార్ కార్డుతో సంబంధిత గ్రామ పంచాయతీ నమోదు కేంద్రాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని మరియు అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

బొగ్గు నాణ్యతలో

ఆర్జీ-త్రీ ఏరియాకు ప్రథమ బహుమతి



వాస్తవం : రామగిరి:

2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి వ్యాప్తంగా బొగ్గు నాణ్యతలో రామగుండం-3 ఏరియా ప్రథమ స్థానం సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. నవంబర్ 12 నుంచి 18 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన 'బొగ్గు నాణ్యత వారోత్స వాలు--2026' ముగింపు కార్యక్రమం బుధవారం ఆర్.జి-1 ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ప్రథమ బహుమతిని అందుకున్నారు.బొగ్గు నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచడంలో ఆర్జీ-3 ఏరియా సాధించిన ఈ విజయం సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది.

గాలిపల్లిలో

అండర్-17 ఉమ్మడి జిల్లా కబడ్డీ ఎంపిక పోటీలు



వాస్తవం : ఇల్లంతకుంట

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడి ఉమ్మడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని గాలిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-17 బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి విచ్చేసిన కబడ్డీ క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు ముఖ్య అతిథికి పరిచయం చేయగా, ఆయన క్రీడాకారులతో కరచాలనం చేసి, వారి ప్రతిభను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు కొట్టేపల్లి బాబు, పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు,స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి

3 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల

మంజూరు

అనుమతినిస్తూ వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు

వాస్తవం : హుస్నాబాద్ :

హుస్నాబాద్ నియోజకవర్గ రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ హుస్నాబాద్ శాసనసభ్యుడు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ నియోజకవర్గానికి 3 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మంజూరయ్యాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటుకు అనుమతిస్తూ వ్యవసాయ, సహకార శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి ఒకేసారి మూడు నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మంజూరు కావడం గమనార్హం. ఇందులో సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో హుస్నాబాద్ సహకార సంఘం నుంచి విభజించి అక్కన్నపేటలో ఏర్పాటు చేయనున్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో సైదాపూర్ సహకార సంఘం నుంచి విభజించి ఆకునూరులో ఏర్పాటు చేయనున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో చిగురుమామిడి సహకార సంఘం నుంచి విభజించి ఇందుర్తిలో ఏర్పాటు చేయనున్నారు.ఈ నూతన పాక్స్ ల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల రైతులకు పంట రుణాలు, ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి. దీనివల్ల రైతులకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కావడంతో పాటు వ్యవసాయ సహకార వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ ప్రాంతాల్లో నూతన సహకార సంఘాల ఏర్పాటు కల సాకారం కావడంతో అక్కన్నపేట, ఆకునూరు, ఇందుర్తి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా నూతన పాక్స్ ల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హుస్నాబాద్ నియోజకవర్గ రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొన్నం ప్రభాకర్ లకు రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

నువ్వేం సీఎంవు.. నీ భాషేంది?

నల్లగొండ : 'అసలు నువ్వేం సీఎంవు.. నీ భాషేంది? ఏమనుకుంటున్నవు? ఏదో అదృష్టం కలిసొచ్చి సీఎం అయినవ్ అంతే' అంటూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి 2 తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు కాకుంటే రూ.20 వేల కోట్లు తీసుకుపో.. కానీ కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేనైన తాను నిధులు అడుగుతుంటే.. దాన్ని పాజిటివ్‌గా ఆలోచించాల్సింది పోయి.. పండబెట్టి తొక్కుతా అంటావా? ఏం తొక్కించుకునేటందుకు రాజగో పాల్‌రెడ్డి అంత ఈజీగా కనపడుతుండా నీకు?' అని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మూడేండ్ల పాలనలో తెలంగాణ ప్రజలెవ్వరూ సంతోషంగా లేరని, మిగిలి ఉన్న రెండేండ్లయినా మంచి పనులు చెయ్యి' అంటూ హితవు పలికారు. మునుగోడుకు అన్యాయం చేస్తే తాను చూస్తూ ఊరుకోనని, సీఎంగా తండ్రి పాత్రలో ఉన్న మీరు అందరినీ సమానంగా చూడాలని, వివక్ష, పక్షపాతం చూపొ ద్దని, వెనుకబడిన నియోజకవర్గాలకు అన్యాయం చేయొద్దని హెచ్చరించారు. నల్లగొండ జిల్లా మునుగోడులోని తన క్యాంపు కార్యాల యంలో బుధవారం చేయూత కొత్త పింఛన్ల పం పిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సీఎంను, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంను, డిప్యూటీ సీఎంను, మంత్రులను ఇప్పటికే వందసార్లు నిధులడిగానని, ఇప్పుడు మళ్లీ అడుగుతున్నానని చెప్పారు. తెలంగాణ అంటే కొడంగల్, మధిర, హుజూర్‌నగర్‌లేనా? అని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకున్నా పర్వాలేదని, మీరే పదవుల్లో ఉండండని, కానీ మునుగోడు, ఆదిలా బాద్ లాంటి వెనుకబడిన నియోజకవర్గాల గురించి కూడా ఆలోచించాలని హితవు పలికారు. మును గోడు లాంటి ప్రాంతాలకు పైసా ఇవ్వకుండా మీ సొంత నియోజకవర్గాలకే వేల కోట్ల నిధులు తీసుకెళ్తుంటే జీర్ణించుకోలేక పోతున్నానని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికే ఉన్న సిటీకి దిక్కులేదని, ఇంకా ఫ్యూచర్ సిటీ ఎందుకు? ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చి కొత్త విషయాలు చెప్తే ప్రజలు హర్షిస్తారని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తేల్చి చెప్పారు. అధికార పక్ష ఎమ్మెల్యేగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల దగ్గరికి తిరుగుతున్నా కానీ నిధు ల్లేవని, ప్రభుత్వం వద్ద పైసల్లేవని అంటున్నారని, మరి పైసల్లేనప్పుడు కొత్త కొత్త టెండర్లు ఎందుకు? అని ప్రశ్నించారు. మునుగోడు నియోజకవర్గం పరిధిలో రూ.1,500 కోట్లతో 300 రోడ్ల నిర్మాణ పనులకు అగ్రిమెంట్లు జరిగాయని, పనులు మొ దలై ఏడాది దాటినా బిల్లులు రావడం లేదని తెలిపారు.గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేనని చెప్పుకొ న్నా, ఇప్పుడేమో అధికార పక్షమైనా ఏమీ చేయలేకపోతున్నా అని ఆవేదన వ్యక్తంచేశారు. మునుగోడు అభివృద్ధి కోసం ఇంకా కొట్లాడు తానని, 3లక్షల ఎకరాలకు సాగునీరు అందిం చడమే తన లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దుర్వినియోగం చేస్తే ఎలా? ఇవ్వాళ ఈ సీఎం ఉంటడు, రేపు పోతడు.. కానీ వీళ్లు చేసిన అప్పు ఎవరు కట్టాలని ప్రశ్నించారు. మునుగోడుకు అన్యాయం చేసినా, ప్రజల సొమ్ము దోచుకున్నా వదిలిపెట్టే ప్రసక్తేలేదని, మునుగోడు మరో కురుక్షేత్రానికి వేదిక అవుతుందని రాజ గోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. అధికారంలో ఉన్నోళ్లు ఒళ్లు దగ్గర పెట్టుకొని పనిచేయాలని, ఒక్క రూపా యి వృథా చేసినా మునుగోడు నుంచి రాజన్న సైన్యం తెలంగాణ కోసం కదులుతదని, అధికారం ఉన్నదని ఏది చేసినా చెల్లుతుందను కొంటే యుద్ధం మొదలైనట్టేనని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలకులు తప్పు చేస్తే గతంలో మాదిరి నిర్ణయానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు. తాను పదవుల కోసం, కాంట్రాక్టర్ల కోసం పనిచేసే మనిషిని కాదని, సీఎం రూ.5 వేల కోట్ల కాంట్రాక్టులు ఇస్తామన్నా 20శాతం లెస్‌తో పనిచేసి చూపి ప్రజల సొమ్ము కాపాడే మనిషినని చెప్పారు. పదవు లు ఎవరికీ శాశ్వతం కాదని, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చానని, వాటిని నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉన్నదని పేర్కొ న్నారు. ఇప్పటికే మూడేండ్లు అయిపోయిందని, ఏమీ చేయలేకే అధికారుల ముందే ప్రభుత్వాన్ని తిట్టాల్సి వస్తుందని చెప్పారు.'కాంగ్రెస్ ఎన్నికల హామీలో 4 వేల పెన్షన్ ఇస్తమని చెప్పినం. మహి ళలకు 2,500 ఇస్తామ న్నం. ఇవే విషయాలు నేను మునుగోడులో ఊరూరూ తిరిగి చెప్పిన. ఇప్పుడు ప్రజలు అడు గుతున్నరు. స్వయనా ఇదే విషయాన్ని రాహుల్ గాంధీ కూడా చెప్పారు. కానీ మాట నిలబెట్టుకో వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?' అని రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. 'మూ డేండ్ల పాలన తర్వాత కూడా తెలంగాణ ప్రజలు సంతోషంగా లేరు. మిగిలిన కాలమైనా మంచి పాలన చేయండి. మునుగోడుకు నిధులివ్వండి. నాకు మంత్రి పదవిపై అధిష్ఠానం నిర్ణయం తీసు కొంటే ఆలోచిస్తా. నాకు పదవుల కోసం సీఎం, డిప్యూటీ సీఎం ఇండ్ల చుట్టూ తిరిగే అల వాటు లేదు. నేను ఆత్మగౌరవం ఉన్న నేతను' అని చెప్పారు. మంత్రి పదవి రాలేదనే కారణంతో మాట్లాడుతున్నారంటూ కొందరు ప్రచారం చేస్తు న్నారని, ఉన్నది ఉన్న ట్టుగా మాట్లాడటమే తన నైజమని తేల్చి చెప్పారు.'కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఆంధ్రా కాంట్రాక్టర్లే పనులు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో వారి దోపిడీ ఇంకెన్నాళ్లు? వారి కను సన్నల్లో ఈ ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఏమను కోవాలి?' అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. కార్య కర్తలు కష్టపడి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చు కొంటే మూడేండ్లలో వారికి న్యాయం జరుగలేదని, ఎంతో మంది ఆశలు అడియాశల య్యాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పదవుల్లో ఉన్నోళ్లే ఈ ప్రభుత్వంలోనూ ముందు సీట్లో కూర్చు న్నారని, తెలంగాణ కోసం కొట్లాడి నోళ్లకు ఏమీ లేదని అంతా గుండుసున్నానే అం టూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పాలనలో అధికా రపక్ష



ఎమ్మెల్యేనై ఉండి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పుడు ఇస్తున్న పింఛన్ల లోనూ 10శాతం వరకు అనర్హులే ఉన్నారని, పేద లకు న్యాయం జరిగే వరకు తాను ఊరుకో బోనని స్పష్టంచేశారు. నియోజవర్గ సమస్యలపై నాలుగు గోడల మధ్య వినతిపత్రాలిస్తే పట్టించు కోవడం లేదని, అదే బయట వేదికలపై మాట్లాడితే పార్టీ క్రమశిక్షణ పేరుతో కట్టడి చేయాలని చూస్తు న్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రిన్సిపాల్‌ను పూర్తిగా విధుల నుండి తొలగించాలి

బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర డిమాండ్

వాస్తవం : అడ్డగూడూరు

అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బాలికలపై జరిగిన లైంగిక వేధింపుల ఘట నపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర డిమాండ్ చేశారు. బుధ వారం గురు కుల పాఠశాల ముందు నిర్వహించిన విలే ఖరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ.... నాలుగు రోజుల క్రితం ఆరో తరగతి బాలికలపై వంట చేసే వ్యక్తి లైం గిక వేధింపులకు పాల్పడిన ఘటన బాధాకరమన్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి కానీ ప్రిన్సిపాల్ జాన్సీరాణి ఎందుకు దాచిపెట్టారని ప్రశ్ని ంచారు? ఒకే కాంట్రాక్టర్ పదేళ్లుగా పాఠశాలలో ఎలా కొనసాగుతున్నారని నిలదీశారు. ప్రిన్సిపాల్‌ను కేవలం సస్పెండ్ చేయడం కాకుండా పూర్తిగా విధుల నుండి తొలగించాలని, భవిష్యత్తులో ఎక్కడ పోస్టింగ్ ఇవ్వకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన



వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని కోరారు. విద్యార్థినిను సొంత పిల్లల మాదిరిగా చూసుకో వాల్సిన ఉపాధ్యాయులు, సిబ్బంది బాధ్యత రహితంగా వ్యవహరించడమేమిటని ప్రశ్నించారు. సొంత మండ లంలోని గురుకుల పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరి గినా ఎమ్మెల్యే మందుల సామేలు ఇప్పటివరకు సంద ర్శించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి పాఠశాలను సందర్శించాలని, విద్యా ర్థినుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని మాధురి చంద్ర కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మం డల పార్టీ అధ్యక్షులు నునుబోతు సైదులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురాకుల అరుణ, జిల్లా మహిళా మోర్చా ఉపా ధ్యక్షురాలు లక్కాకుల మాధవి, శివగాని చిత్రలేఖ,తోట సరస్వతి, బిజెపి మండల నాయకులు లింగాల నర్సింహా , దేశబోయిన నాగరాజు,మరాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

అపరిశుభ్రతపై ఎమ్మెల్యే ఆగ్రహం



వాస్తవం : శంకరపట్నం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రతను గమనించిన ఆయన బాధ్యు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోనే పరిశుభ్రత పాటించకపోతే ఎలా అని ప్ర శ్నించారు. శుచి, శుభ్రత పాటించడం ద్వారా సగం రోగాలను దూరం చేసుకో వచ్చని, ఆసుపత్రి లోపలే కాకుండా పరిసరాల పరిశుభ్రతపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బం దికి సూచించారు.అనంతరం ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది హాజరు వివ రాలు, విధులకు హాజరయ్యే సమయాలు, రోజువారీ విధులు, ప్రతిరోజూ ఎంతమంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు, ఏయే ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వస్తు న్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన తప్పని సరిగా పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అం దించా లని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యా నికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను కూడా ఎమ్మెల్యే పలకరించి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో మా జీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, రెడ్డి పవన్ కుమార్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (కాంగ్రెస్) ఆధ్వర్యంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కేవీఆర్ గార్డెన్స్ (కొంపల్లి) నందు అర్హులైన నిరుపేదలకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు అండగా నిలు స్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మరో 6,685 మం దికి పింఛన్లు మంజూరు చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్య మని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేం దర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కొంపల్లిలోని కేవీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా మాట్లా డుతూ ప్ర జా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నూతన పింఛన్ల మంజూరుతో నిరుపేద కుటుంబాలకు

ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చింతల్ – 1,657, దుండిగల్ – 793, గాజులరామారం – 1,214, కొంపల్లి – 1, 465, నిజాంపేట మున్సిపల్ పరిధిలో 520, కుత్బుల్లా పూర్ – 1,036, మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. డిసెంబర్ నెల నుండి, 6,685 మంది లబ్ధిదారుల ఖాతాలకు పెన్షన్ అందనుంది.ఈ కార్యక్ర మంలో జోనల్ కమిషనర్ పింకేష్ (ఐఏఎస్) , డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ జిల్లా ఫిష రీస్ చైర్మన్ మన్నే రాజు , జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మ న్ శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లా పూర్ నియోజకవర్గంలోని సీని యర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డీసీసీ కమి టీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనా రిటీ, ఎస్సీ, ఎస్టీ, ఐ ఎన్ టీ యూ సి, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో ఆసరా పింఛన్ పత్రాల పంపిణీ

సర్పంచ్ రాము యాదవ్

వాస్తవం : మనోహరాబాద్:



మనోహరాబాద్ మండలంలోని కొండా పూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్ ఆధ్వర్యంలో బు ధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొని లబ్ధి దారులకు పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నూ కల రాము యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధు లు,నిరుపేదలు,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆసరా పింఛన్లు ఎంతో ఉపయో గకరంగా ఉంటాయని పేర్కొన్నారు.పింఛన్ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభించడంతో పాటు వారి దైనందిన అవసరాలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులుగా తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని తెలిపారు.గ్రామ అభి వృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలకవర్గం సమష్టిగా పనిచే స్తుందని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆసరా పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలు అందు కున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్‌కు,పాలక వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,ఆసరా పింఛన్ లబ్ధిదారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..